యాదగిరీశుడికి వైభవంగా నిత్యోత్సవాలు

స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్4 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో గురువారం స్వామి, అమ్మవార్ల నిత్యోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాలను ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొన్నారు. ప్రధానాలయంలో సాయంత్రం వేళలో స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ వైభవంగా చేపట్టారు. రాత్రి స్వామివారి తిరువారాధన చేపట్టారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 9 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. స్వామివారి ఖజానాకు రూ.15,93,918 ఆదాయం సమకూరినట్లు ఈఓ భాస్కర్ రావు తెలిపారు.

6న బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ సమావేశం

- పార్టీ మండలాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పొన్నెబోయిన రమేశ్

మోత్కూరు: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

అడ్డగూడూరు, ఏప్రిల్ 4 : పార్లమెంట్ ఎన్నికల సన్నాహంలో భాగంగా ఈ నెల 6న నాగారం మండలంలోని ఫణిగిరిలో బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామశాఖల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

విజయవంతం చేయాలి

మోత్కూరు : ఈ నెల 6న నాగారంలో జరుగనున్న బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ కోరారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి మండల, పట్టణ పరిధిలోని ప్రతి కార్యకర్త తరలి రావాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, నాయకులు మర్రి అనిల్‌కుమార్, దాసరి తిరుమలేశ్, బత్తిని తిరుమలేశ్ ఎం. వెంకన్న, సతీష్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీపీ దర్శనాల అంజయ్య

అడ్డగూడూరు, ఏప్రిల్ 4: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంటాలు వేయించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. సమావేశంలో జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, ఎంపీడీఓ శంకరయ్య, డీటీ సత్యనారాయణ, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

పోలీస్ స్టేషన్ ఎదుట ఎలగందుల గ్రామస్తుల ధర్నా

- రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి న్యాయం చేయాలని ఆందోళన

గుండాల, ఏప్రిల్ 4: మండలంలోని పాచిల్ల గ్రామానికి చెందిన ఎలగందుల సైదులు బుధవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడికి న్యాయం చేయాలని అతడి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు గురువారం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. సైదులును ఢీ కొట్టిన లారీ యజమానిని పిలిపించాలని కోరారు. ఎస్ఐ యాకన్న వారితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. ధర్నాలో ఎలగందుల సోమయ్య, జెన్నయ్య, పుల్లయ్య, శేఖర్, పుల్లయ్య, అత్తి సత్తయ్య, తూనం సదానందం పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్లో రంజాన్ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

భువనగిరి సిటీ, ఏప్రిల్ 4 : జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. రంజాన్ మాసం ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపాల్ రఘు అఖిల వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 4 : ఎస్ఎఫ్ఐ మండల కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్ధగోని పరమేశ్, కార్యదర్శిగా గంగాదేవి సాయినాథ్, ఉపాధ్యక్షులుగా అజయ్, నందు, సహాయ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, విగ్నేశ్, సభ్యులుగా మనోహర్, నరేశ్, హరీశ్, అరవింద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పరమేశ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ధాన్యం రవాణాకు ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 4 : కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. బెన్‌షాలోమ్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు, రవాణా తీరుపై జిల్లా రవాణా కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయినందున, కొనుగోలు కేంద్రాలకు సరిపడా గోనె సంచులను చేరవేయాలని, ధాన్యం రవాణాకు అంతరాయం కలుగకుండా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రవాణాలో ఇబ్బందులు తలెత్తితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు వస్తే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపీకృష్ణ, డీఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పీఎన్ఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా హనుమంతు

రామన్నపేట, ఏప్రిల్ 4 : ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన కందుల హన్మంతు ఎన్నికయ్యారు. ఇటీవల భువనగిరిలో జరిగిన సంఘం సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

6న ఉగాది పురస్కారాలు

మోత్కూరు, ఏప్రిల్ 4 : ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ నెల 6న వివిధ రంగాలకు చెందిన 18 మందికి ఉగాది పురస్కారాలు అందించనున్నట్లు మోత్కూరి విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మోత్కూరి బ్రహ్మచారి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయలక్ష్మి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిస్వార్థంగా సమాజ సేవ చేస్తున్న వారిని ఎంపిక చేసి పురస్కారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఉదయం 10 గంటలకు జరుగనున్న కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 4 : మండల కేంద్రానికి చెందిన ఆరె శంకరయ్య, కొండపల్లి ఎల్లమ్మ, గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేశ్ పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట నాయకులు ముత్యాలు, శ్రీను, మురళీకృష్ణ, మహేశ్, అనిల్ ఉన్నారు.

రాజాపేట : మండలంలోని బేగంపేటకు చెందిన పెంట వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ యువజన నాయకుడు మంత్రాల సుమన్ గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.

సమయ పాలన పాటించని కార్గో సిబ్బంది

భువనగిరి బస్టాండ్‌లో ఉదయం 9:42 గంటలకు కూడా తెరుచుకోని కార్గో బుకింగ్ కేంద్రం

ప్రజలకు మరిన్ని సేవలు అందించడంతో పాటు ఆర్టీసీని నష్టాల బారి నుంచి కాపాడేందుకు గత ప్రభుత్వం కార్గో సర్వీస్‌ను ప్రారంభించింది. అనతి కాలంలోనే కార్గో సర్వీస్ ప్రజల ఆదరణ పొందడంతో ఆర్టీసీకి మంచి ఆదాయం అందుతున్నది. కానీ భువనగిరిలో మాత్రం సిబ్బంది ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్గో సర్వీస్ సెంటర్ మాత్రం ఉదయం 10 గంటలు దాటితే తప్ప తెరచుకోవడం లేదు. దాంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటలకు బుకింగ్ సెంటర్‌ను ఓపెన్ చేయాల్సి ఉండగా గురువారం 9:42 గంటల వరకు కూడా తెరువలేదు. కార్గో బుక్ చేసుకునే వారు, తమ పార్సిల్స్ తీసుకునేందుకు వచ్చిన వారు కేంద్రం ఎదుటే సిబ్బంది కోసం పడిగాపులు కాశారు. ఈ విషయమై సంబంధిత అధికారిని అడిగితే ఉదయం 9 గంటలకు తీయాలి కానీ సిబ్బంది లేరు. అంటూ సమాధానం ఇచ్చారు.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

చౌటుప్పల్, ఏప్రిల్ 4 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం వద్ద జాతీయ రహదారి-65పై గురువారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కామినేనివారి పాలెం గ్రామానికి చెందిన బొజ్జ సామ్రాజ్యం(60) తన అల్లుడు గోవిందాపురపు సురేశ్‌తో కలిసి హైదరాబాద్‌కు కారులో బయల్దేరింది. చౌటుప్పల్ తాసీల్దార్ కార్యాలయం వద్ద ఎదురుగా వెళ్తున్న లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో కారులో ఉన్న సామ్రాజ్యం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

చౌటుప్పల్ సమీపంలో లక్కారం గ్రామం వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో హయత్‌నగర్‌కు చెందిన కందాటి మోహన్‌రెడ్డి(71) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోహన్‌రెడ్డి వ్యాపార పని నిమిత్తం బైక్‌పై గొల్లేపల్లికి వచ్చి తిరిగి హైదరాబాద్‌కు బయల్దేరాడు. లక్కారం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో బైక్‌పై నుంచి కింద పడిన మోహన్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చౌటుప్పల్ :మార్కెట్‌యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, తాసీల్దార్ హరికృష్ణ

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 4 : మండలంలోని ఎస్‌లింగోటం, చౌటుప్పల్ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసి మార్కెట్‌కు తీసుకురావాలని సూచంచారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఎస్. హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి ఎం. నాగరాజు, మార్కెట్ కార్యదర్శి వి. రవీందర్‌రెడ్డి, సీసీ బ్యాంక్ మేనేజర్ వి రజిత, కార్యదర్శి వై రమేశ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎంపీడీఓ నిరంజన్‌వలి ప్రారంభించారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం కిరణ్, ఏఈఓ మనీషా, సీసీలు భాస్కర్, వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు శేఖర్, దామోదర్‌రెడ్డి, సంఘ బంధం అధ్యక్షురాలు జయమ్మ, లక్ష్మి, వీఓఏలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మొరిపిరాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ నిరంజన్‌వలీ

భూదాన్ పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఓ ఎజాజ్ అలీఖాన్, డిప్యూటీ తాసీల్దార్ నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ బాల్‌రెడ్డి, ఏఈఓ సోనీ, నాయకులు పిట్టల శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రహీం పట్నం అంజయ్య, శ్రీధర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం, సదర్శాపురం, పాటిమట్లలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి పి. యాదయ్య గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఏఈఓ అశోక్, రైతులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని మేడికుంటపల్లి, దిలావర్‌పూర్, ఇక్కుర్తి, కాటేపల్లి, చామాపూర్, కొండాపూర్, కదిరేణిగూడెం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తాసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిరా ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏఓ సుబ్బూరి సుజాత, ఏపీఎం సత్యనారాయణ, సీసీలు మల్లేశ్, సంతోష, పంచాయతీ కార్యదర్శి నందాల సాయికుమార్, ఏఈఓలు పాల్గొన్నారు.

ప్రెషర్ కుక్కర్ పేలి మహిళకు తీవ్ర గాయాలు

చౌటుప్పల్‌రూరల్, ఏప్రిల్ 4 : ప్రెషర్ కుక్కర్ పేలి చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని భరత్‌నగర్ కాలనీకి చెందిన సుంకన హైమా(35) తీవ్రంగా గాయపడింది. హైమా గురువారం రాత్రి అన్నం వండేందుకు ఇంట్లో గ్యాస్‌స్టవ్‌పై ప్రెషర్ కుక్కర్ పెట్టింది. కుక్కర్‌కు విజిల్స్ రావడంతో కుక్కర్‌ను స్టవ్ మీది నుంచి దించేందుకు వెళ్లగా ఒక్కసారిగా కుక్కర్ పేలడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

పార్లమెంట్ ఎన్నికల విధులపై ఓపీఓలకు శిక్షణ

గుండాల, ఏప్రిల్ 4: ఎలక్షన్ కమిషన్ సూచనలు పాటిస్తూ ఎన్నికల విధులను విజయవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల శిక్షణ పరిశీలకుడు పెసరు లింగారెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఓపీఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని తాసీల్దార్ జల కుమారితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ ఆఫీసర్ల పాత్ర కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల శిక్షకులు సంజీవ రెడ్డి, తిరుపతిరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ మెటీరియల్ ప్రదర్శన

గుండాల, ఏప్రిల్ 4: మండలంలోని అంబాల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రీ స్కూల్ మెటీరియల్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పిల్లలు సులభంగా విద్య నేర్చుకునే విధంగా తయారు చేసిన మెటీరియల్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, వసుమతి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ మెటీరియల్‌ను ప్రదర్శిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మాజీ సర్పంచ్ ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్

మాజీ సర్పంచ్‌కు క్యామ మల్లేశ్ పరామర్శ

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 4 : మండలంలోని నందనం గ్రామ మాజీ సర్పంచ్ కడమంచి ప్రభాకర్ తల్లి జాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గురువారం గ్రామానికి వెళ్లి మాజీ సర్పంచ్‌ను పరామర్శించారు. జాలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బూరు బీరుమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు జనగాం పాండు, ఏవీ. కిరణ్, నాయకులు పుట్ట వీరేశ్‌యాదవ్, ర్యాకల శ్రీనివాస్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నారి మల్లేశ్, నాగెల్లి రమేశ్‌గౌడ్, శ్రీనివాస్, బాతుక అశోక్, సుభాశ్, శరత్‌యాదవ్ ఉన్నారు.

భువనగిరి అర్బన్ : భువనగిరి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మందుల వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

వీరవెల్లి గ్రామంలో చేతిపంపును పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 4 : వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సీహెచ్. శ్రీనివాస్‌రావు సూచించారు. గురువారం మండలంలోని వీరవెల్లి గ్రామంలో తాగునీటి వనరులను, ప్రభుత్వ పాఠశాలను ఆయన పరిశీలించారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండే ప్రమాదం ఉన్నందున నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలన్నారు. చేతిపంపులకు మరమ్మతు చేపట్టి వాటిని వినియోగంలోకి తేవాలన్నారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ ఉన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

ఆలేరురూరల్ : గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ సత్యానంద్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం పలు గ్రామాల్లో బోర్లను, నర్సరీలను పరిశీలించారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీరందించాలని వన సేవకులకు సూచించారు. ఆయన వెంట ఎన్ఆర్‌జీఎస్ టీఏ రామచంద్రయ్యచారి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్‌లో బేగంపేట విద్యార్థిని ప్రతిభ

ఎంబీబీఎస్ పట్టా అందుకుంటున్న అర్చన

రాజాపేట, ఏప్రిల్ 4 : మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల శ్రీనివాస్ కుమార్తె అర్చన అదిలాబాద్ రిమ్స్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసింది. ఫైనల్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి ఆమెకు పట్టా అందించారు. ఎంబీబీఎస్ పట్టా అందుకున్న అర్చనను గ్రామస్తులు అభినందించారు.

వేంకటేశ్వర ఆలయ కమిటీ ఎన్నిక

మోత్కూరు, ఏప్రిల్ 4 : మున్సిపాలిటీ కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీని గురువారం ఆలయ ప్రాంగణంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముప్ప వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఆమనగంటి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొప్పుల కరుణాకర్ రెడ్డి, గుండా మల్లేశం, సహాయ కార్యదర్శిగా మెట్టు మంగేశ్, కార్యవర్గ సభ్యులుగా మొగుళ్లపల్లి సోమయ్య, సోలిపురం శైలజ, మర్రి జయశ్రీ, ముప్ప తిరుమల్‌రెడ్డి, బాలజీ, వెంకటేశ్వర్‌రావు ఎన్నికయ్యారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన గుజ్జల కృష్ణారెడ్డి, జ్యోతి దంపతులు ఆలయానికి రూ.2.61లక్షల విలువైన వెండి కిరీటం, శంకు చక్రాలను బహూకరించారు. ఆలయ నిర్మాణ దాత ఎగమాటి రాంరెడ్డి, మాజీ అధ్యక్షులు చంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ సీఐ దీపిక

ఆలేరురూరల్, ఏప్రిల్ 4 : గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక తెలిపారు. సుజిత్ సాహు గంజాయిని రవాణా చేస్తున్నట్లు తెలియడంతో అతడిని పట్టుకొని 118 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు నిరోష, విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 4 : నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చి రూ. 500 కోట్లు కేటాయించాలని నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గురువారం మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట